## సింగరేణికాలనీలో శమీపూజ



విజయదశమి పురస్కరించుకొని ఐఎస్ సదన్ డివిజన్ పరిధిలోని సింగరేణికాలనీలో శమీ పూజ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ యాకుత్‌పుర ఎమ్మెల్యే అభ్యర్థి సామ సుందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ సామ స్వప్నరెడ్డి, సింగరేణి కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు. **- సైదాబాద్, అక్టోబర్ 24**

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

సైదాబాద్, అక్టోబర్ 24: ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నామని మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల అన్నారు. మంగళవారం అక్బర్‌బాగ్ డివిజన్ పరిధిలో పలు కాలనీ సంక్షేమ సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాలనీల్లో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను గుర్తించి వాటిని దశలవారీగా పరిష్కరించామన్నారు. తాగు, మురుగునీటి వ్యవస్థలు ఆధునీకరించామని, రోడ్లు, మౌలిక వసతుల కల్పనలో వేగంగా పనిచేశామని తెలిపారు. ఇదే స్పీడ్‌లో రాబోయే రోజుల్లో కూడా పనిచేయటం జరుగుతుందని, ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్తున్నామన్నారు. ప్రజలందరూ సమయ స్ఫూర్తితో వ్యవహరించాలని, వాస్తవాలను గ్రహించి భవిష్యత్తుకు ఉపయోగపడే నిర్ణయాలు తీసుకోవాలన్నారు. అభివృద్ధి పథంలో కొనసాగుతున్న మలక్‌పేట సర్వతోముఖాభివృద్ధికి చేయూత ఇవ్వడానికి ప్రతిఒక్కరూ సహకారం అందించాలన్నారు. కార్యక్రమంలో అక్బర్‌బాగ్ కార్పొరేటర్ సయ్యద్ మినాజుద్దీన్, వివిధ కాలనీలకు చెందిన సంక్షేమ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న మలక్‌పేట ఎమ్మెల్యే బలాల



మలక్‌పేట హరిహర క్షేత్రంలో శమీ పూజ చేస్తున్న ఆలయ అర్చకులు



సైదాబాద్ విజయదుర్గా అమ్మవారి ఊరేగింపులో దాండియా ఆడుతున్న మహిళలు, యువతులు



శమీ పూజలో పాల్గొన్న భక్తులు



లోకాయుక్త కాలనీలోని మండపంలో పూజల్లో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి స్వర్ణలతారెడ్డి, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి

## శుభాకాంక్షలు



విజయ దశమిని పురస్కరించుకొని మాజీ ఎమ్మెల్యే, త్రిపుర గవర్నర్‌గా నియమితులైన నల్లు ఇంద్రసేనారెడ్డికి పాత మలక్‌పేటలోని తిరుమల కో – ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ చైర్మన్ నంగునూరి చంద్రశేఖర్ మంగళవారం సలీంనగర్‌లో ఇంద్రసేనారెడ్డిని కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. శాలువ కప్పి శ్రీరాముని విగ్రహాన్ని బహూకరించారు. కార్యక్రమంలో తిరుమల బ్యాంక్ సిబ్బంది రవిశంకర్ పాల్గొన్నారు. **- మలక్‌పేట, అక్టోబర్ 24**

## పాతనగరంలో డీసీపీ పర్యటన



అమ్మవారి ఊరేగింపు సందర్భంగా పాతనగరంలోని మాదన్నపేట పీఎస్ పరిధిలో డీసీపీ రోహిత్‌రాజు పర్యటించారు. మండపాలు, పికెటింగ్‌ను సందర్శించి అధికారులకు సూచనలు చేశారు. రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ ఇచ్చి, పాతనేరస్తులపై నిఘా ఏర్పాటు చేశామన్నారు. పండుగలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని, సమస్యలైన ఉంటే దగ్గరలోని పోలీసులకు తెలుపాల న్నారు. కార్యక్రమంలో మాదన్నపేట ఏసీపీ వెంకన్న, సీఐ సునిల్, ఎస్సై శోభా రామావత్, సిబ్బంది పాల్గొన్నారు.
**- మాదన్నపేట, అక్టోబర్ 24**

## మహిళ అదృశ్యం



మాదన్నపేట, అక్టోబర్ 24 : ఇంటి నుంచి పని మీద బయటకు వెళ్లిన యువతి అదృశ్యమైన ఘటన మాదన్నపేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మాదన్నపేటకు చెందిన షబీర్ భార్య షబానా బేగం రెండు రోజుల క్రితం చెత్త పరవేయడానికి బయటకు వెళ్లింది. ఇంటికి తిరిగి రాకపోవడంతో చుట్టుపక్కల వారి వద్ద, బంధువుల ఇంట్లో వెతికారు. ఆచూకీ లభించక పోవడంతో భర్త షబీర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు సమోదు చేసుకొని దర్యాప్తు చేస్తునట్లు పోలీసులు తెలిపారు.

## కనుల పండువగా అమ్మవారి ఊరేగింపు



విజయదుర్గామాత అమ్మవారి ఊరేగింపు నిర్వహిస్తున్న భక్తులు

సైదాబాద్, అక్టోబర్ 24 : విజయదశమి (దసరా) పండుగ పర్వదినాన్ని ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు సైదాబాద్ మాతా మైదాన్‌లో కొలువైన శ్రీవిజయదుర్గాదేవి, జీవన్ జ్యోతి సంఘంలో కొలువైన శ్రీజయదుర్గాదేవి అమ్మవారి అలయాల్లో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. విజయదుర్గాదేవి, జయదుర్గాదేవిలను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీ వాహనంపై సైదాబాద్ పుర వీధుల్లో ఊరేగించారు. హన్‌మాన్ మఠం వద్ద శమీ పూజ అనంతరం రావణ దాహనం నిర్వహించారు కార్యక్రమంలో సైదాబాద్ మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి స్వర్ణలతారెడ్డి, ఆలయ కమిటీ ప్రతినిధులు ఆర్థం సునీల్ రెడ్డి, అల్లి శ్రావణ్‌కుమార్, రవిశంకర్, జయదుర్గా ఆలయం కమిటీ చైర్మన్, హైదరాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొరుడు భూమేశ్వర్, కావేటి ధర్మరాజ్, శ్రీధర్, విక్రమ్ పాల్గొన్నారు.

### వైభవంగా విజయదశమి వేడుకలు

మలక్‌పేటలోని హరిహర క్షేత్రంలో శమీ పూజ కార్యక్రమానికి భక్తులు విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. అక్బర్‌బాగ్, ఐఎస్ సదన్, సైదాబాద్‌ల్లో జమ్మి చెట్టుకు శమీ పూజ కార్యక్రమాన్ని పండితులు సంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. రావణాసుర దహనం అనంతరం ప్రజలందరూ కులమతాలకు అతీతంగా శుభాకాంక్షలు తెలుపుకుని భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటారు. కార్యక్రమంలో హరిహర క్షేత్రం ఆలయ ఫౌండర్ ట్రస్టీ సూగూరు రమేశ్ పాల్గొన్నారు. సైదాబాద్ డివిజన్ పరిధిలోని లోకాయుక్త కాలనీలో ప్రతిష్ఠించిన దుర్గామాత విగ్రహానికి మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి స్వర్ణలతారెడ్డి, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు పగిళ్ల శ్రీనివాస్ రెడ్డి, జగన్నాథ్, కాలనీవాసులు పూజలు చేశారు.



సైదాబాద్ విజయదుర్గా అమ్మవారి ఊరేగింపులో దాండియా ఆడుతున్న సైదాబాద్ మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి స్వర్ణలతారెడ్డి, మహిళా భక్తులు

### మాదన్నపేట కూరగాయల మార్కెట్ ధరలు



| కూరగాయలు | కిలో రూ. | కూరగాయలు | కిలో రూ. |
|---|---|---|---|
| ఆలుగడ్డ | 20 | సొరకాయ | 10 |
| టమాట | 16 | క్యాబేజ్ | 12 |
| వంకాయలు | 20 | క్యారట్ | 30 |
| బెండకాయ | 20 | క్యాలీఫ్లవర్ | 20 |
| మిర్చి | 30 | దొండ | 20 |
| గోకరకాయ | 20 | కీర | 25 |
| చిక్కుడు | 40 | దోసకాయ | 25 |
| బిన్నీస్ | 40 | క్యాప్సికమ్ | 34 |
| బీరకాయ | 20 | బీట్‌రూట్ | 20 |
| కాకరకాయ | 20 | | |

ఈ ధరలు నేటి ఉదయం 9.30గంటల వరకు కూరగాయల మార్కెట్‌లో అమలులో ఉంటాయని అధికారులు తెలిపారు